# ఇం'ధన'ం ఆదా చేద్దాం

- రోజు రోజుకు పెరుగుతున్న ఇంధన ధరలు
- పొదుపుగా వాడుకోవడం సముచితమంటున్న నిపుణులు
- నేడు జాతీయ ఇంధన పొదుపు దినోత్సవం

నీలగిరి, డిసెంబర్ 13 : బతుకు బండి సాఫీగా సాగాలంటే ఇంధన వనరుల తప్పనిసరి. ఇవి దేశ ఆర్థిక లావాదేవీల్లో ప్రముఖ పాత్ర పోషిస్తు న్నాయి. గ్యాస్, విద్యుత్ ఉత్పాదనకు కొంత మేరకు మార్గాలు ఉన్నప్పటికీ వాహనాలు ఉప యోగించే ఇంధనాల ఉత్పత్తికి ప్రత్యామ్నాయ మార్గాలు లేవు. కాబట్టి ప్రాధాన్యం ఉన్న విష యంలో పొదుపు మంత్రం పాటిస్తూ అవసరం మేరకు ఉపయోగించుకుంటేనే వాటిని భావి తరా లకు అందివ్వగలం. విద్యుత్, పెట్రోల్, గ్యాస్, కిరో సిన్ ఇంధనాలను ఒక్కసారి వాడితే తిరిగి సృష్టిం చలేం. కాబట్టి ఇంధన పొదుపుగా వినియోగించు కోవాలని నేడు జాతీయ ఇంధన పరిరక్షణ (పొ దుపు) దినోత్సవం సందర్భంగా ఇంధనాన్ని ఎలా ఆదా చేయాలో చూద్దాం.

### విద్యుత్ పొదుపు..

- సాధారణ విద్యుత్ బల్బులు వినియోగిం చడానికి బదులు వాటి స్థానంలో సీఎల్ ఎఫ్ బల్బులు వాడితే 80 శాతం విద్యుత్ ఆదా అవుతుంది.
- ఫ్రిజ్ ఉపయోగించేవారు దాని తలు పులు ఎక్కువ సేపు తెరిచి ఉంచరాదు. ఫ్రిజ్ నుంచి ఏ వస్తువులు బయటకు తీయాలో ముందే నిర్ణయించుకోవాలి.
- గ్రైండర్ ఉపయోగించేటప్పుడు నైలాన్ బల్బులు ఉపయోగించాలి. దాంతో మిషన్ మన్నిక చెదరదు. కరెంట్ వినియోగం తక్కు వగా ఉంటుంది.
- ఏసీ వేసినప్పుడు తలుపులు, కిటికీలు మూసి ఉంచాలి. సీలింగ్ ఫ్యాన్ వేయాలి. దాంతో ఏసీకి ఉపయోగించే విద్యుత్‌లో 3 నుంచి 5 శాతం ఆదా అవుతుంది.
- మైక్రో ఓవెన్ లోపలి భాగాన్ని శుభ్రంగా ఉంచ కోవాలి. లేకపోతే అధికంగా విద్యుత్ ఖర్చు అవుతుంది.
- 40 వాట్స్ ట్యూబ్‌లైట్‌లో సంప్రదాయక ఎల క్ట్రోమ్యాగ్నటిక్ బిల్లాస్ట్ స్థానంలో ఎలక్ట్రానిక్ బిల్లాస్ట్ వాడాలి.

### వంట గ్యాస్ ఆదా ఇలా..



- గ్యాస్‌స్టౌపై అవసరాన్ని బట్టి చిన్న బర్నల్‌తో తక్కువ మంటతో వంట చేయాలి.
- గ్యాస్ పొదుపు కోసం కాపర్ గిన్నెలు ఉపయోగించాలి
- బియ్యాన్ని, ఇతర గట్టి ఆహార పదార్థాలను వండడానికి ముందు నానబెట్టి వంట చేయాలి
- ఐఎస్ఐ గుర్తింపు ఉన్న గ్యాస్ పైపులను ఉప యోగించాలి
- స్టౌవ్ వెలిగించడానికి ముందే పదార్థాలను సిద్ధం చేసుకోవడం, చిన్న బర్నల్ వాడ డంతో ఒక్కసారి 135 గ్రాముల గ్యాస్ ఆదా అవుతుంది.
- ప్రెషర్ కుక్కర్‌తో అన్నం వండితే 20 శాతం, మాంసం వండితే 40 శాతం గ్యాస్ ఆదా చేయవచ్చు.
- అవసరం కంటే రెట్టింపు నీటితో అన్నం వండితే 65 శాతం ఇంధనం వృథా అవు తుంది కాబట్టి బియ్యాన్ని బట్టే పాత్రలో నీరు పోయాలి.
- చిన్న బర్నర్‌పై వండితే 6 నుంచి 10 శాతం గ్యాస్ మిగులుతుంది.
- ఐఎస్ఐ గుర్తింపు కలిగిన స్టవ్ వాడితే 15 శాతం గ్యాస్ ఆదా అవుతుంది.

### పెట్రోలు, డీజిల్ పొదుపు ఇలా..



- బైక్‌లు ఉపయోగించేవారు ఇంజన్ ట్యూనింగ్‌ను ఎప్పటికప్పుడు చేయించాలి.
- టైర్లలో పీడనం తగ్గితే వినియోగం చాలా పెరుగుతుంది. 25 శాతం పీడనం తగ్గితే 10 శాతం ఇందనం వృథా అయ్యే అవకాశం ఉంది.
- కార్బొరేటర్‌ను క్రమం తప్పకుండా శుభ్రం చేయాలి.
- బైక్ వేగం 40 కి.మీ. వేగం ఉన్నట్లయితే పెట్రోల్ గరిష్ట స్థాయిలో ఆదా అవు తుంది. ఎప్పుడైనా ఏవరేజ్ స్పీడ్‌లో వెళ్లేం దుకు ప్రయత్నించాలి.
- బైక్‌లకు ప్రతి 2 వేల కిలోమీటర్లకు ఒక సారి ఇంజిన్ ఆయిల్ మార్చాలి.
- ట్రాక్టర్, జీపు, కారు నిర్వహణ సరిగ్గా లేక పోతే 25 శాతం డీజిల్ వృథా అవు తుంది.ప్రతి సెకనుకు ఒక చుక్క డీజిల్ కారినా ఏడాదికి 2 వేల లీటర్ల డీజిల్ నష్ట పోవాల్సి వస్తుంది.
- వాహనాలను నిలిపినప్పుడు ఇంజన్‌ను ఆపకపోతే గంటకు లీటర్‌కు పైగా డీజిల్ వృథా అవుతుంది.
- సరైన గేర్‌లో కాకుండా తప్పుడు గేర్‌లో వాహనం నడిపితే 30 శాతండీజిల్ వాడకం పెరుగుతుంది.



హాలియాలో నిరసన ర్యాలీ చేస్తున్న ఆటో డ్రైవర్లు

## ఉపాధి కోల్పోతున్నాం.. సర్కారే న్యాయం చేయాలి

- మహా లక్ష్మి పథకంతో రోడ్డున పడుతున్నాం
- వందలాది కుటుంబాల పొట్టన కొట్టొద్దు
- హాలియాలో ఆటో డ్రైవర్ల ఆందోళన భారీ ర్యాలీ, ధర్నా

హాలియా, డిసెంబర్ 13: ఆటో డ్రైవర్లకు కూడా రాష్ట్ర ప్రభుత్వమే ఉపాధి చూపించాలని ఆటో డ్రైవర్లు డిమాండ్ చేశారు. బుధవారం హాలి యాలో ఆటో డ్రైవర్లు నిరసన ర్యాలీ నిర్వహిం చారు. అనంతరం హాలియా ప్రధాన సెంటర్‌లో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ మహాలక్ష్మి పథకం పేరుతో కాంగ్రెస్ పార్టీ మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడంతో తమ కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి నెలకొం దని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువస్తే ఏదో మంచి జరుగుతుంది అనుకుంటే తమ పొట్ట మీద కొట్టా రని అన్నారు. దేవరకొండ, నాగార్జునసాగర్, సూ ర్యాపేట, పేరూరు రూట్ల ఆటోడ్రైవర్లు పాల్గొన్నారు.

## వ్యవసాయ కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి

- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ధనుంజయ్‌నాయుడు



సమావేశంలో మాట్లాడుతున్న ధనుంజయ్ నాయుడు

హుజూర్‌నగర్, డిసెంబర్ 13 : వ్యవసాయ కార్మికులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్య దర్శి ధూళిపాళ ధనుంజయ్‌నా యుడు కోరారు. బుధవారం పట్టణంలోని సీపీఐ కార్యాల యంలో నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇల్లు లేని రైతు కూలీలకు 125 గజాల స్థలంతో పాటు రూ.5 లక్షల ఆర్థిక సాయం అందజేయాలన్నారు. 57 సంవత్సరాలు నిండిన కూలీలకు రూ.4 వేల పింఛన్ అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకో వాలని కోరారు. కార్యక్రమంలో సంఘం నాయ కులు పున్నయ్య, సైదిరెడ్డి పాల్గొన్నారు.

## బైక్ అదుపు తప్పి లారీ డ్రైవర్ మృతి

హుజూర్‌నగర్ రూరల్, డిసెంబర్ 13 : రోడ్డు ప్రమాదంలో లారీ డ్రైవర్ మృతి చెందిన ఘటన మండలంలోని వేపలసింగారంలో సమీపంలో జరి గింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హుజూర్‌నగర్‌లోని చింతలజ జార్‌కు చెందిన నారంశెట్టి అంజి (42) లారీ డ్రైవర్‌గా పనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. మంగళవారం రాత్రి పనిపై మెళ్లచెరువుకు చెందిన లారీ యజమాని బైక్ తీసుకుని వెళ్తుండగా వేపల సింగారం సమీపంలో బైక్ అదుపు తప్పి వ్యవసాయ పొలంలోకి వెళ్లింది. ఆ సమయంలో పెన్సింగ్ స్తంభం తలకు బలంగా తగలడంతో తీవ్రగాయాలై అంజి అక్కడిక్కడే మృతి చెందాడు. బుధవారం ఉదయం పొలం యాజమాని పోలీసులకు సమాచారం ఇవ్వడంతో విషయం వెలుగు చూసింది. అంజి భార్య సావిత్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ హరికృష్ణ తెలిపారు.

## నేడు మట్టపల్లి ఆలయంలో బహిరంగ వేలం

మఠంపల్లి, డిసెంబర్ 13 : మండలంలోని మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో తలనీలాలు సేకరణ, కొబ్బరికాయలు, పూలు అమ్మకం హక్కు లకు గురువారం బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరు మట్టపల్లిరావు, ఈఓ సిరికొండ నవీన్ బుధవారం ఒక ప్రక టనలో తెలిపారు. వేలంలో పాల్గొనదలచిన వారు టెండర్ షెడ్యూల్ ధర రూ.వెయ్యి చెల్లించి వేలంలో పాల్గొనవచ్చని వెల్లడించారు. డిపాజిట్ డీడీ తలనీలాలకు రూ.4 లక్షలు, కొబ్బరికాయలు అమ్ముకునేందుకు రూ.3 లక్షలు, పూలు అమ్ముకునేందుకు రూ.50 వేలు ఉన్నట్లు వివరించారు. హక్కు కాలప రిమితి ఒక ఏడాది ఉంటుందని పేర్కొన్నారు.

## 'ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి'

పాలకవీడు, డిసెంబర్ 13 : ఉపాధ్యాయుల సమస్యలు సత్వరమే పరిష్క రించాలని టీఎస్‌యూటీఎఫ్ మండల అధ్యక్షుడు రెడ్డిపల్లి శ్రీనయ్య బుధ వారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. ఉద్యోగులకు నూతన పీఆర్‌సీని వెంటనే ప్రకటించాలని, పెండింగ్‌లో ఉన్న మూడు డీఏల బకాయిలు విడు దల చేయాలన్నారు. సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధ రించాలని పేర్కొన్నారు.



ఇరుముడి మహోత్సవంలో పాల్గొన్న ఎంపీపీ చింతా కవితారెడ్డి

## ఇరుముడి మహోత్సవం

కోదాడ రూరల్, డిసెంబర్ 13 : మండలంలోని గుడిబండ, కూచిపూడి గ్రామాల్లో అయ్యప్ప మాలధారుల ఇరుముడి మహోత్సవం బుధవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన పూజలో ఎంపీపీ చింతా కవితారెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు శేషు, అప్పాకొండ పాల్గొన్నారు.

## 'సాగర్ ఎడమ కాల్వకు నీటిని విడుదల చేయాలి'

గరిడేపల్లి, డిసెంబర్ 13 : వరి నార్లు ఎదిగి సిద్ధంగా ఉన్నాయని, నీటి వసతి సక్రమంగా లేని కారణంగా రైతులు సకాలంలో నాట్లు వేయలేకపో తున్నట్లు సీపీఎం మండల కార్యదర్శి షేక్ యకూబ్ తెలిపారు. కావునా ప్రభుత్వం స్పందించి వెంటనే నాగార్జున సాగర్ ఎడమ కాల్వకు నీటిని విడుదల చేయాలన్నారు. మండల కేంద్రంలో బుధవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఈ మేరకు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## ధనుర్మాస వేడుకలకు ఏర్పాట్లు

మేళ్లచెర్వు, డిసెంబర్ 13 : మండల కేంద్రంలో కొలువై ఉన్న గోదా భూనీలా సమేత వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఈ 16 నుంచి ప్రారంభం కానున్న ధనుర్మాస వేడుకలకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ అర్చకులు సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహన కృష్ణమాచార్యులు బుధ వారం తెలిపారు. స్వామివారికి ప్రతిరోజు అర్చనలు, ప్రత్యేక పూజలు, విశేష అలంకరణలు, భజనలు శాస్త్రోక్తంగా జరుగనున్నట్లు వారు వెల్లడి చారు. జనవరి 15 వరకు జరిగే ఈ ఉత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## విద్యార్థుల పొలం బాట



వ్యవసాయ క్షేత్రంలో సర్వే చేస్తున్న విద్యార్థులు

నేరేడుచర్ల, డిసెంబర్ 13 : నేరేడుచర్ల ఫినాకిల్ పాఠశా లలో 7వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఉపాధ్యాయులతో కలిసి బుధవారం పొలం బాట పట్టారు. భూమి కొలతల పాఠ్యాంశాలను క్షేత్రస్థాయి అనుభవం ద్వారా నేర్చు కుంటూ దూరాలు, కోణాలు, ఎత్తులు మొదలగు వాటిని తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఫినాకిల్ విద్యా సంస్థ చైర్మన్ మదార్ పాల్గొన్నారు.



శివాలయంలో పూజలు చేస్తున్న భక్తులు

## శివాలయంలో పూజలు

నేరేడుచర్ల, డిసెంబర్ 13 : కార్తీకమాసం చివరి రోజు పోలిపాడ్యమి సందర్భంగా నేరేడుచర్ల అన్న పూర్ణ విశ్వేశ్వర ఆలయంలో బుధవారం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయల పూజారి ఉగ్రదండి శివ ప్రసాద్ ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అనం తరం ఆలయానికి నగదు బహుమతులు అందజే సిన పలువురిని ఆలయ చైర్మన్ రావికొండ రామ కోటేశ్వరరావు శాలువాలతో సత్కరించారు.